వ॥ అతండు వైశ్యవర్తనుండగుకతన నమ్మధురాపురంబు మధు వంశసంభవుం డగునుగ్రసేనుం డేలుచుండె నతనికొమరుండు కంసుండు కశ్యపుభార్య యగునదితి దేవకతనూజన్మై దేవకినాఁ బరఁగి కశ్యపాంశంబున జనియించినవసుదేవునకు భార్యయయ్యె. ౪౪౧

క॥ దేవకుఁడు దేవకిని, వసుదేవున కిడి పెండ్లి చేసె దేవహితముగా
నావేళ నంబరమ్మున, నావిర్భవ మందె నిట్టు లబ్రపుఁబలుకుల్.

క॥ విను మీ దేవకి కుదయిం, చినసంతానమున మిగులఁ జేవం దగువాఁ
డెనిమిదవకొమరుఁడాతఁడు,నినుఁదునుముంజుమ్ముకంస! నిర్జరహితుఁడై

వ॥ అనునయ్యాకాశవాణిపలుకులకుఁ దలరి కంసుండు చింతాక్రాంతుండై తనమరణం బిక్కొమలిం జంపినఁ దప్పు నని యట్లొనరింప నుంకించి నిజాంతర్గతంబున. ౪౪౪

గీ॥ చెలియ లుత్తమురాలు నాచేయి మన్న,నలకుఁదగుఁ గాని యిబ్బంగి
నలుకులకును, దగునె యని కొంత యోజించి తనమరణము, కన్న
నొక్కింత యిది లెస్స గాదె యనుచు ౪౪౫

క॥ కాయము గలిగినఁ బాపము, ప్రాయశ్చిత్తమునమైనఁ బాయం దగు
నా,త్మీయశరీరము పాపో, పాయంబునమైన నిలుపఁ బాడియకాదే.

వ॥ అని నిశ్చయించి.

ఆ॥ వె॥ ఎల్లవారుఁ జూచి యిది యేమి యనుచు నాశ్చర్య మంద రయ
మెసంగఁ గత్తి, కరమునం దమర్చి కడఁగి యద్దేవకిఁగొప్పు వట్టెఁ
బెండ్లికూఁతు రనక. ౪౪౭

గీ॥ చెలియలఁట!యించుకేనియుఁ జెట్టదలఁచి, యెఱుఁగదఁట! కంసునకుఁ
జేతు లెట్లువచ్చె, గడగడ వడంకునక్కన్నెగళము నఱుకఁ, గఠిన
చిత్తుల కెక్కడఁ గరుణ గలదు. ౪౪౮

మ॥ కరవాలమ్మున నిట్టు లాపెగళముల్ ఖండించునాలోన నా
తురుఁడై యవ్వసుదేవుఁ డడ్డపడియెన్ దోర్ద్రోన తత్పుత్రుసు
స్థిరు లాయాదవవీరులెల్ల ''నకటా! చింతింపు మెందేని యి
క్కరణిం జేయుదురే దురాత్మ! యని సంగ్రామాభిముఖ్యమ్మునన్.

